SAMPLE QUESTION PAPER DESIGN 2020-21 (1)

TELUGU TELANGANA (తెలుగు తెలంగాణ)

CLASS – XII పన్నెండవ తరగతి

భాగము-అ (ఆబ్జక్టివ్) - **40మార్కులు**

I. ఈ క్రింది రెండు అపరిచిత గద్యాంశముల నుండి <u>ఒకటి</u> ఎంచుకొని, ఆ గద్యాంశం నందు ఇవ్వబడిన <u>ఐదు</u> బహుళైశ్చిక ప్రశ్నలకు సమాధానములను ఎన్నుకొని రాయండి . 5 X 1=5

అ) తెలుగు సాహిత్యములో దిగ్గజమైన కవి సామ్రాట్ శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు ఇరవై ఐదుకు పైగా కావ్యాలు,పది శతకాలు,పదిహేను నాటకాలు, యాభై ఎనిమిది నవలలు, పది సంస్కృత నాటకాలు, పది విమర్శనా గ్రంధాలురచించారు. వీరి రచనలలో రామాయణ కల్పవృక్షము, వేయి పడగలు, ఏకవీర, నర్తనశాల, చెలియలి కట్ట, హాహా హూహూ, మాస్వామి, వరలక్ష్మి త్రిశతి, పురాణ వైరి గ్రంధమాల వంటివి బహు ప్రసిద్ధాలు.వీరు సాంఘిక, జానపద, చారిత్రక పౌరాణికము వంటి అన్ని రకాల నవలలు రచించారు.

విశ్వనాధ వారు రామాయణ కల్పవృక్ష కావ్య నిర్మాణము ద్వారా తెలుగు వారికి జ్ఞాన పీఠ బహుమతిని అందించినవారు. వీరి వేయిపడగల నవలను మాజీ ప్రధాని, బహుభాషాపండితుడు స్వర్గీయ శ్రీ పీ వీ నరసింహారావు గారు 'సహస్రఫణ్' పేరున హిందీలోకి అనువదించారు.

శాతవాహనుల తరువాత ఆంధ్ర ప్రాంతాన్ని విజయపురము రాజధానిగా పాలించిన ఇక్ష్వాకు రాజ వంశములో రెండవ రాజైన వీర పురుష దత్తుడి జన్మ రహస్య నేపథ్యంగా విశ్వనాధ చేసిన కాల్పనిక చిత్రణ

www.careerindia.com

'ధర్మ చక్రము'. స్త్రీలు రహస్యగోపన శక్తి కలిగి ఉండరు అన్న మాటకు అపవాదుగా సాగిన ఈ నవలలో స్త్రీపాత్రను శక్తిమంతమైన వ్యక్తులుగా, త్యాగానికి వెనుదీయని వారిగా తీర్చిదిద్దారు.వివాహము కాకుండా జరిగే స్త్రీపురుష సంయోగము అధర్మమైనది. దీనిని పెద్దలు అంగీకరిస్తే దానిని ఎలా అంగీకరించాలి అన్న ఆలోచన పాఠకులకు కలిగించిన నవల ఇది. ధర్మాధర్మాలు చెప్పలేని విచిత్ర సంయోగము కారణంగా జన్మించిన శిశువు విచిత్రమైన మానసిక స్థితిలో, మనోవ్యాకులత్వాన్ని కలిగి ఉండే అవకాశం ఉండని హెచ్చరించే నవల ఇది.

<u>ప్రశ్నలు:-</u>

1) విశ్వనాధ వారి బిరుదు తెలుపండి? ( )

అ.కవి సామ్రాట్ ఆ. నవయుగ కవి చక్రవర్తి

ఇ.మధుర కవి ఈ. సహజ పండితుడు

2) విశ్వనాధ వారి యే కృతి హిందీలోకి అనువదించబడినది? ( )

అ. రామాయణ కల్ప వృక్షము ఆ.హాహాహూహూ

ఇ.ఏకవీర ఈ. వేయిపడగలు

3) విశ్వనాధ వారి యేగ్రంధానికి జ్ఞానపీఠ పురస్కారము లభించినది? ( )

అ. వేయి పడగలు ఆ. నర్తన శాల

ఇ. శ్రీమద్రామాయణ కల్ప వృక్షము ఈ. యేదీ కాదు

www.careerindia.com

4) స్త్రీలపై ఉన్న అపవాదు యేమిటి? ( )

అ. స్త్రీలు రహస్య గోపన శక్తి కలిగి ఉండరు ఆ. స్త్రీలు రహస్య శక్తి కలిగి ఉండరు

ఇ. స్త్రీలు శక్తి కలిగిఉండరు ఈ. అన్నియు సరియైనవి

5) ఇక్ష్వాకుల రాజధాని యేది? ( )

అ. ఆంధ్ర ప్రాంతము ఆ. విజయ పురము

ఇ.రెండూ సరియైనవి ఈ. రెండూ సరియైనవి కావు.

లేదా

ఆ) లౌకిక ప్రపంచములో ప్రతి వ్యక్తి తన ప్రయత్నము ఫలించాలని, విజయం దక్కాలని కోరుకుంటాడు. విద్యార్ధి తాను వ్రాసిన పరీక్షలలో సర్వోత్తమ శ్రేణిని, వర్తకుడు తాను చేసే వ్యాపారములో పెద్ద లాభాన్ని, కర్షకుడు తాను చేసే వ్యాపారములో అత్యంత రాబడిని, ఉద్యోగి తన వృత్తి క్షేత్రములో సర్వోన్నత పదవిని పొందాల్ని కోరుకుంటాడు. ఒక సామాన్య మానవుడు సంసార సాగరములోని సమస్యల సిడిగుండాలను, అవమానాల ఆటుపో టులను, కష్టనష్టలానే క్రూరమైన జలచరాలను అధిగమించి, సుఖాల తీరాలను చేరాలని ప్రయత్నిస్తుంటాడు. దీనికై వారు తమలో తాము లక్ష్యాలను నిర్ణయించుకొని, స్వీయ ప్రేరణ గావించుకొని ,ధ్యేయము వైపునకు ఉన్ముఖీకరించిన వార్రై, శక్తియుక్తులను కూడదెసుకొని, ఒడిదుడుకులు, ఢక్కాముక్కీలు, సవాళ్ళు ఎదుర్కుంటూ, నిరాశా నిస్పృహలకు లోను కాకుండా, ఒక్కొక్క అడుగే ముందుకు వేసుకుంటూ విజయపు అంచులను ముద్దాడాలనుకుంటారు.

వీరు "ఆరంభించరు నీచమానవులు........." అన్న సూక్తి లోని ధీరులు. బహుప్రయత్న శీలురు. మరి కొందరు పై ప్రయత్నాలు చేస్తూనే కనిపించని దైవాన్ని, విధిని, అదృష్టాన్ని పరిపూర్ణంగా విశ్వసిస్తూ, పూజలు, పునస్కారాలు చేస్తూ, కొండలు, బండలు ఎక్కుతూ తమ శ్రమకు తోడు దైవ శక్తి లబించేలా కోరుకుంటూ విజయాలను కాంక్షిస్తారు. ఇంకా కొందరు విజయాలకై కేవలము దైవ శక్తినే విశ్వసిస్తూ (నిజానికి వీరు సంపూర్ణ శరణాగతి చేసెడు వారుకాదు) నిష్క్రియాపరులై విజయాలను ఆపేక్షిస్తారు. అంటే గాలిలో దీపం పెట్టి దేవుడా దేవుడా నీవే కాపాడు నుకునే రకం. కొందరు దైవాన్ని విశ్వసించరు, ప్రయత్నించరు. విజయాల పల్లకిలో ఊరేగాలని మాత్రము కోరుకుంటారు.

అయితే సృష్టిలో కొన్ని చమత్కారాలు, విచిత్రాలు జరుగుతుంటాయి. న్యాయపరులు, ధర్మాత్ములు, దక్షులు చేసే పనులు జయప్రదం కావు. దుర్మార్గులు, క్రూరులు చేసే పనులు కొన్ని విజయ వంతమవుతాయి. నిష్క్రియాపరులు-ఐశ్వర్యాలు, విజయాలు పొందుతారు. శ్రామికులు, దక్షులు అపజయం పొందుతారు. అంటే ఏదీ మన ఇష్టానుసారము జరుగదు. అలాగని చేతులు ముడుచుకోలేము. విధిని నిందిస్తూ బ్రతకలేము. బ్రతుకు బండిని లాగాల్సిందే. మరి అలాంటప్పుడు మనిషి తన జీవన యానములో అత్యున్నత విజయాలు సాధించాలంటే అతడికి కావలసినది, తోడ్పడవలసినది ఏమిటి? ఇది వెయ్యి డాలర్ల ప్రశ్న. పౌరుషమా? దైవమా? లేదా రెండూనా? లేదా ఈ రెండూ కాక మరేదైనానా? ఈ రెండూ కాక మరేదైనా జరిగే అవకాశం లేదు.

మనిషి జీవితములో విజయములో పాత్ర వహించేది పౌరుషమో, దైవమో లేదా రెండూను అయి

ఉండాలి.

<u>ప్రశ్నలు:</u>

1) మనిషి జీవితములో విజయము సాధించాలంటే యేది కావాలి? ( )

అ. పౌరుషము ఆ. దైవము

ఇ. రెండూనూ ఈ. పైవి యేవీ కావు

2) కర్షకుడు తాను చేసే వ్యాపారములో యేమి కోరుకుంటాడు ( )

అ. అత్యంత దిగుబడి ఆ. పెద్ద లాభము ఇ. అత్యుత్తమ శ్రేణి ఈ. పదోన్నతి

3) "గాలిలో దీపం పెట్టి దేవుడా దేవుడా నీవే కాపాడు" అని ఎవరు కోరుకుంటారు? ( )

అ. సర్వస్య శరణాగతులు ఆ. పౌరుష వంతులు

ఇ. నిష్క్రియా పరులు ఈ. పైవేవీ కాదు

4) "ఆరంభించరు నీచమానవులు............" అన్న పద్య సూక్తి లోని వ్యక్తులుఎట్టి వారు? ( )

అ. నిష్క్రియా పరులు ఆ. విశ్వాసులు

ఇ. బహు ప్రయత్న శీలురు ఈ. పై వన్నియూ సరియైనవి

5) పై గద్యాంశములో కష్ట నష్టాలను వేటితో పోల్చారు ( )

అ. సుడి గుండాలు ఆ. ఆటు పోటులు

ఇ. క్రూర జలచరాలు ఈ. యేవియూ కాదు

www.careerindia.com

CAREERINDIA

II. ఈ క్రింది రెండు గద్యాంశముల నుండి ఒకటి ఎంచుకొని, ఆ గద్యాంశం నందు ఇవ్వబడిన ఐదు బహుళైశ్చిక ప్రశ్నలకు సమాధానములను ఎన్నుకొని రాయండి . 5 X 1=5

అ) అర్ధము, డబ్బు, సిరి, పైసా, రూక, మనీ పేర్లు ఎన్నైనా పరమార్థము ఒక్కటే. ఎన్, ఫ్రాంక్, డాలర్, లీరా, రూపాయి ఏ పేరుతో పిలిచినా రూపము ఒక్కటే. "ధనం మూలం ఇదం జగత్". కావున జనం డబ్బుకు లోకం దాసోహం. పైసా లేనిదే పరమాత్మైనా పలుకరించడు. పర్సు ఖాళీగా ఉంటే పరపతి లేదు. ఆస్తి పాస్తులు లేకుంటే ఆప్తులు, ఆత్మ బంధువులు ఉండరు. డబ్బుంటే అందరూ బంధువులే లేకుంటే పీక్కు తినే రాబంధులే. "మన అవసరాలకై సృష్టించిన డబ్బుకు మనమే దాసులము" మనిషికున్న అన్ని జబ్బుల్లోకెల్లా "డబ్బు జబ్బు" ప్రధానమైనది. డబ్బు పిచ్చి పట్టినవాడిని, వాడికి "డబ్బుచేసింది" (ముళ్ళపుడి భాషలో) అంటారు. దానికి విటమిన్ “M” ఒక్కటే సరైనమందు. ఈ డబ్బుకొరకే ఎన్ని జబ్బులు, ఎన్ని అబద్ధాలు, ఎన్ని ఘోరాలు, ఎన్ని నేరాలు, ఎన్ని హత్యలు, ఎన్ని అసత్యాలు. పుట్టించేది, పెట్టించేది, మెట్టించేది, గిట్టించేది డబ్బే. కాబట్టి ఎంత స్వార్ధము, ఎంత క్రౌర్యము, ఎంత అనాగరికము, ఎంత అమానుషము.

ఇంతటి మహత్తరమైన డబ్బును గూర్చి మన పూర్వకవులు ఏమి సెలవిచ్చారో చూద్దాము.

రామాయణములో ధర్మార్థ: అని చెప్పబడినది. అనగా ధర్మము వలన వచ్చేది అని అర్థము. కాని నేడు "స్కామార్థ:". స్కాములు, స్కాండల్లు, ఆమ్యామ్యాలు....ఇవీ డబ్బుకు మూలము. కష్టించి పని చేసేవాడికి

www.careerindia.com

ఐదు వేళ్ళు నోట్లోకిపోవు. కాసు గలవాడికి అరగించుకొనే శక్తి లేదు. ఒకరి బ్రతుకు "జీర్ణమైతే" మరొకరి బ్రతుకు " అజీర్ణము". ఇంతటి శక్తివంతమైన ధనము. మానవజాతి మనుగడకు ఇంధనము.

ప్రశ్నలు:

1) డబ్బు పిచ్చి పట్టిన వాడిని ముళ్ళపుడు భాషలో యేమంటారు? ( )

అ. డబ్బు జబ్బు ఆ. డబ్బు పిచ్చి

ఇ. డబ్బు యావ ఈ. డబ్బు రోగము

2) ధర్మాదర్థ: అని అనగానేమి? ( )

అ. అర్థము వలన వచ్చేది అర్థము ఆ. శ్రమ వలన వచ్చేది అర్థము.

ఇ. ధర్మము వలన వచ్చేది అర్థము ఈ. పైఅన్నిటి వల్ల వచ్చేది అర్థము

3) జీర్ణము అన్న పదానికి వ్యతిరేక పదము ( )

అ. అరగడము ఆ. విరగడము

ఇ. అజీర్ణము ఈ. అన్నియూ సరియైనవి

4) మానవజాతి మనుగడకు ఇంధనము యేది? ( )

అ. శ్రమ ఆ. దైవము

ఇ. ధనము ఈ. అన్నియూ

www.careerindia.com

5) నేడు డబ్బుకు మూలాలుగా యేవి తయారైనాయి ( )

అ. పరిశ్రమ ఆ. దైవ చింతన

ఇ. ఆమ్యామ్యా ఈ.అన్నియూ సరియైనవి

లేదా

ఆ) శతకసాహిత్యములో శతకకారులు దేవుడిని తల్లిగా, తండ్రిగా, సఖుడిగా, గురువుగా, దైవంగా భావించారు. తమ ఆప్తులతో, ఆత్మీయులతో, ఆత్మబంధువులతో మెలిగినట్లు మెలిగారు. ఎప్పుడైతే అధ్యాత్మికానందము, అలౌకిక సుఖశాంతులనిచ్చాయో, అప్పుడు వారు "అయ్యో! ఇన్నిరోజులు ఇంతటి గొప్ప ఆనందానికి దూరమయ్యామే అని వాపోయారు. విలువైన జీవిత సమయము క్షణక్షణము వృధాచేసినామే అని చింతించారు. యేయే దశల్లో ఎలా వ్యర్థజీవితాన్ని గడిపారో తలుచుకొని దుఃఖించారు. శతక కవులు, పండితులు, గురువులు, భగవద్గీతలో కృష్ణుడు ఒకే విషయాన్ని తెలిపారు. అది ఏమిటంటే, "శరీరము సక్రమంగా ఉన్నప్పుడే, జవజీవాలతో చైతన్యవంతంగా ఉన్నప్పుడే మానవుడు కాలహరణము చేయక, ప్రాప్తకాలజ్ఞతతో భగవంతుడిని నిరంతరము సంస్మరిస్తూ, పరమాత్ముడిలో జీవాత్మను సంలగ్నము చేస్తూ, అనన్య భక్తితో పరమాత్ముడిని పొందే ప్రయత్నము చేయాలి. అప్పుడే మానవుడు జనన మరణ చక్రాన్ని దాటి భగవానుని చేరుకోగలడు".

www.careerindia.com

CAREERINDIA

ప్రశ్నలు:

1) దేవుడిని తల్లిగా, తండ్రిగా ఎవరు భావించారు? ( )

అ. శతకకారులు ఆ. మునులు

ఇ. భక్తులు ఈ. పైవన్నియూ కాదు

2) ఆధ్యాత్మికానందము యేమి ఇచ్చింది? ( )

అ. అలౌకిక ఆనందము ఆ. అలౌకిక సుఖ శాంతులు

ఇ. అలౌకిక భక్తి భావము ఈ. అన్నియూ సరియైనవి

3) మానవుడు భగవంతుడిని చేరకోవాలంటే యేమి దాటాలి? ( )

అ. భవబంధాలు ఆ. జనన మరణ చక్రము

ఇ. లౌకిక విషయాలు ఈ. ఏవియూ కాదు

4) శతకకారులు ఎందుకు దుఃఖించారు? ( )

అ. జీవితాన్ని ఆనందముగా గడిపినందుకు

ఆ. జీవితాన్ని గడపనందుకు

ఇ. జీవితాన్ని యేయే దశలలో ఎలా వ్యర్థంగా గడిపరో తెలుసుకున్నందుకు

ఈ. పైవన్నియూ కాదు

www.careerindia.com

5) కాల హరణములంటే ఏమిటి? ( )

అ. కాలాన్ని వృధాగా గడపడము

ఆ. కాలాన్ని భక్తిమార్గములో గడపడము

ఇ. కాలాన్ని లెక్క చేయక పోవడము

ఈ. కాలము విలువనెరుగక పోవడము

III. ఈ క్రింద ఇవ్వబడిన ఐయిదు బహుళైచ్ఛిక ప్రశ్నలనుండి నాలుగింటికి సమాధానములను ఎన్నుకొని రాయండి 4X1=4

చందస్సు

ఈ క్రింది పద్య పాదమును చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానములను గుర్తించండి

"పరిగ ద్రవ్యచయంబు నెంతయును సంపాదించినన్ ధాన్యసు"

1) పై పద్య పాదమునందు గల గణములు తెలుపండి ( )

అ. నజభజజజర ఆ. భరనభభరవ ఇ. మసజస తతగ ఈ. సభరనమయవ

2) పై పద్య పాదమునందు గల ప్రాసాక్షరమును తెలుపండి ( )

అ. క ఆ. రి ఇ. ఒ ఈ. ని

3) పై పద్యపాదమునందుయెన్నవ అక్షరము యతి స్థానము ( )

అ. పది ఆ. పదకొండు ఇ. పన్నెండు ఈ. పద్నాలుగు

4. పై పద్యము యేచందస్సుకు చెందినది. ( )

అ. చంపకమాల ఆ. ఉత్పలమాల ఇ. శార్దూలము ఈ. మత్తేభము

www.careerindia.com

CAREERINDIA

5. పై పద్య పాదములో ఎన్ని అక్షరాలు కలవు ( )

అ. ఇరవై ఆ. ఇరవై ఒకటి ఇ. ఇరవై రెండు ఈ. ఇరవై మూడు

IV. ఈ క్రింద ఇవ్వబడిన ఐయిదు బహుళైశ్చిక ప్రశ్నలనుండి నాలుగింటికి సమాధానములను ఎన్నుకొని రాయండి. 4X1=4.

"నియబండకుండమునుగోసికొనజవి

చేటెకాదు;విత్తు చేటు గలుగు"

1) పై పద్య పాదములలో రెండవ పాదములో ఎన్ని గణాలు ఉన్నాయి. ( )

అ. మూడు ఆ. ఐదు ఇ. ఆరు ఈ. ఒకటి

2) పై పద్య పాదములో మొదటి పాదములో ఉన్న ఇంద్రగణము లెన్ని ? ( )

అ. మూడు ఆ. ఐదు ఇ. ఆరు ఈ. రెండు

3) పై పద్యములో యతి స్థానాన్ని గుర్తించండి ( )

అ. మూడవ గణము మొదటి అక్షరము మరియు ఆరవ గణము మొదటి అక్షరము

ఆ. రెండవ గణము మొదటి అక్షరము మరియు ఆరవ గణము మొదటి అక్షరము

ఇ. నాలుగవ గణము మొదటి అక్షరము మరియు ఆరవ గణము మొదటి అక్షరము

ఈ.నాలుగవ గణము మొదటి అక్షరము మరియు ఏడవ గణము మొదటి అక్షరము

www.careerindia.com

4) పద్యము యే చందస్సుకు చెందినది ( )

అ. ఆటవెలది ఆ. తేటగీతి ఇ. కందము ఈ. సీసము

5) తేటగీతి గణములను తెలుపండి ( )

అ. ప్రతి పాదములో ఒక సూర్య గణము రెండు ఇంద్ర గణములు మరలా రెండు సూర్య గణములు

ఆ. ప్రతి పాదములో ఒక సూర్య గణము మూడు ఇంద్ర గణములు మరలా రెండు సూర్య గణములు

ఇ. ప్రతి పాదములో రెండు సూర్య గణములు మూడు ఇంద్ర గణములు మరలా రెండు సూర్య గణములు

ఈ. . ప్రతి పాదములో ఒక సూర్య గణము మూడు ఇంద్రగణములు మరలా నాలుగు సూర్య గణములు

V. ఈ క్రింద ఇవ్వబడిన ఐయిదు బహుళైశ్చిక ప్రశ్నలనుండి నాలుగింటికి సమాధానములను ఎన్నుకొని రాయండి 4X1=4.

(అలంకారము)

ఈ క్రింది వాక్యమును చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానములను గుర్తించండి

"ఓ రాజా! నీ కీర్తి హంసవలె ఆకాశ గంగలో ఓలలాడుతున్నది"

1) పై వాక్యము నందు "హంస" అను పదము దేనిని సూచించును ( )

అ. ఉపమేయము ఆ. ఉపమానము ఇ. సమాన ధర్మము ఈ. ఉపమా వాచకము

2) పైవాక్యము నందు "రాజు కీర్తి" అను పదము దేనిని సూచించును ( )

అ. ఉపమేయము ఆ. సమాన ధర్మము ఇ.ఉపమానము ఈ.ఉపమా వాచకము

www.careerindia.com

3) పై వాక్యము నందు గల ఉపమావాచకమును తెలుపుము ( )

అ. రాజా! ఆ. కీర్తి ఇ. హంస ఈ.వలె

4) పై వాక్యము నందు గల సమాన ధర్మమును తెలుపుము ( )

అ. ఓలలాడు ఆ. కీర్తి ఇ. ఆకాశ గంగ ఈ.యేదియూకాదు.

5) ఉపమాలంకార లక్షణము ( )

అ. ఉన్నదాని కంటే ఎక్కువ చేసి చెప్పడము

ఆ. ఉపమానోపమేయాలకు చక్కని సాదృష్యము చెప్పడము

ఇ.సామాన్య వాక్యాన్ని విశేష వాక్యముతోవిశేష వాక్యాన్ని సామాన్య వాక్యముతో సమర్ధించి చెప్పుట

ఈ. పైవన్నియూ సరియైనవి

VI. ఈ క్రింద ఇవ్వబడిన ఐయిదు బహుళైశ్చిక ప్రశ్నలనుండి నాలుగింటికి సమాధానములను ఎన్నుకొని రాయండి. 4X1=4.

ఈ క్రింది వాక్యమును చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానములను గుర్తించండి.

"హనుమంతుడు సముద్రమును దాటెను.మహాత్ములకు సాధ్యము కానిది లేదు"

1) పై వాక్యము ఏ అలంకారానికి చెందినది ( )

అ. ఉపమాలంకారము ఆ. అతిశయోక్తి అలంకారము

ఇ.అర్ధాంతరన్యాసాలంకారము ఈ. పైవన్నియూ సరియైనవి

www.careerindia.com

CAREERINDIA

2) పైఅలంకారము లక్షణము ఏమిటి? ( )

అ. వస్తు స్థితిని మించి వర్ణించుట

ఆ. ఉపమానానికి ఉపమేయముతో చక్కని పోలికను చెప్పుట

ఇ. క్రమాన్ని అనుసరించి పదాలను ఉపయోగించటము

ఈ. సామాన్య వాక్యాన్ని విశేష వాక్యముతో విశేష వాక్యాన్ని సామాన్య వాక్యముతో సమర్థించటము.

3) కింది వానిలో యేపదము అర్థాంతరన్యాసాలంకారమును సూచిస్తుంది ( )

అ. ఊహ ఆ. సమర్ధన ఇ. పోలిక ఈ. అతిశయము

4) కింది వానిలో ఏది అర్థాంతరన్యాసాలంకారము ( )

అ. ఆమె ముఖమును పద్మము అనుకొని తుమ్మెద వాలుతున్నది.

ఆ. రాజు కువలయానందకరుడు

ఇ.గొప్పవారితో కలిసి ఉండడము వల్ల అల్పులకు కూడా గౌరవము లభిస్తుంది. పూలతో దారము కూడా తలకెక్కుతుంది.

ఈ.ఈ వెన్నెల పాల వెల్లియొఅన్నట్లున్నది.

5) అతడు మాధవుడు - ఇందులో అలంకారము

అ. శ్లేషాలంకారం ఆ. అతిశయోక్తి ఇ. ఉపమ ఈ. రూపక

www.careerindia.com

VII. ఈ క్రింది పద్యము చదివి, యివ్వబడిన నాలుగు ప్రశ్నలకు సమాధానములను గుర్తించండి. 4X1=4.

డక్కెను రాజ్యమటంచునకటా! యిటు దమ్ముని భాగమీక నీ

వెక్కటి మ్రింగ జూచె;దది యెట్లఋగున్?విను మీను లోలతన్

గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన చాడ్పు సూవెయి;

ట్లుక్కివుడైన నీకొడుకు నుల్లము నున్నటు లాడ గూడునే"?

1) ఉక్కివుడు-అను పదము ఎవరిని సూచించును ( )

ఆ. విదురుడు ఆ. ధృతరాష్ట్రుడు ఇ. దుర్యోధనుడు ఈ. ఎవరూ కాదు

2) లోలత-అను పదమునకు అర్ధము తెలుపండి ( )

అ. పేరాశ ఆ. తిరగడము ఇ. కోరిక ఈ. ఆకలి

3) ఈ పద్యములో ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు? ( )

అ. విదురుడు దుర్యోధనునితో ఆ. విదురుడు ధృతరాష్ట్రునితో

ఇ. ధృతరాష్ట్రుడు దుర్యోధనునితో ఈ. కవి పాఠకునితో

4) రాజ్యము దక్కిందని ఎవరు మింగాలని చూస్తున్నారు? ( )

అ. విదురుడు ఆ. ధృతరాష్ట్రుడు ఇ. దుర్యోధనుడు ఈ. ఎవరూ కాదు

www.careerindia.com

VIII. ఈ క్రింది గద్యాంశమును చదివి ఇవ్వబడిన ఐయిదు ప్రశ్నలకు సమాధానములను రాయండి.

5X1=5

భాష,చరిత్ర, సంస్కృతి మానవ జీవిత స్వరూప స్వభావాలనూ, మానవ వికాస దశలనూ, మానవుడు సృజించి పెంపొందించిన ప్రపంచాన్ని విశ్లేషించి వివరించే జ్ఞానానికి మూడు రూపాలు. భాష మానవుడు కల్పించుకున్నది. చరిత్ర అనుభవాల చయనిక. పాశవిక దశ నుండి తాను ఎదిగిన తీరుతెన్నులే సంస్కృతి.

శ్వాస కోసము ముక్కు, ఆహారము కోసము నోరు సహజంగామానవునికి వచ్చినవి. వాటిని మానవుడు భాషా సృజన కోసము వినియోగించుకున్నాడు. మానవుని జీవితముతో పాటు భాష మారుతూ వచ్చింది

భాష సహజంగా కృత్రిమమే. మానవకల్పితమే. చెట్ల నీడల్లో, గుహ గర్భాలలో ఎదిగి ఉన్నంత కాలము ప్రకృతి. ఇల్లుకట్టుకోవడము సంస్కృతి. ఈది నదిని దాటడము ప్రకృతి. దుంగనో, పడవనో ఆధారంగా దాటడము సంస్కృతి. చెట్లకున్న ఫలాలను, దొరికిన పశుపక్ష్యాదులను పట్టుకొని తినడము ప్రకృతి. పండించుకొనియో, కాల్చుకొనియో తినడము సంస్కృతి. ప్రకృతి సంపదను తన ఇచ్ఛనుసారము ఉపయోగించుకునే శక్తి సమస్త జీవకోటిలో ఒక్క మానవునికే ఉన్నది. ఇతర జీవుల్లో ఈ శక్తి ఉన్నా అది సహజము, పరిమితము, పరిణామ రహితము. పశుపక్ష్యాదుల చేష్టల్లో, అరుపుల్లో ఆనాటి నుండి ఏ మార్పు లేదు. ఏ పరిణామము లేదు. అయితే ఈ పాశవికపు పొలిమేరల నుంచి ఏనాడో విడివడీ మానవుడు క్రమక్రమంగా వికాసాన్ని పొందుతునే ఉన్నాడు. ప్రకృతి రహస్యాలను ఛేదిస్తూనే ఉన్నాడు.

అంతరిక్షములోకి పోగలుగుతున్నాడు. సాగరతలాన్ని అందుకుంటున్నాడు. శబ్దాన్ని కొన్ని లక్షల మైళ్ళ వరకు పంపి, తిరిగి సమాధానాన్ని పొందుతున్నాడు. వెలుగు కిరణాలను ప్రసారము చేస్తున్నాడు. కంటికి కనబడని సూక్ష్మజీవుల స్థితిగతులను పరిశీలిస్తున్నాడు. సృష్టికి ప్రతిసృష్టి చేస్తున్నాడు. భౌతికంగా చాలా ఎదిగి పోతున్నాడు. కొందరు ఇలా భౌతికముగా ఎదగడానిసే నాగరికత అంటున్నారు. మానసికంగా ఎదిగి పోవడాన్ని అనగా పాశవిక లక్షణాలను దులిపి వేయడాన్ని సంస్కృతి అంటున్నారు.

ప్రశ్నలు:

1) మానవ జీవిత స్వరూప స్వభావాలనూ,మానవ వికాస దశలనూ,మానవుడు సృజించి పెంపొందించిన ప్రపంచాన్ని విశ్లేషించి వివరించే జ్ఞానానికి రూపాలు యేవి? ( )

అ. భాష, చరిత్ర, సంస్కృతి ఆ. చరిత్ర, సంస్కృతి ఇ. భాష, సంస్కృతి ఈ. యేవియూ కాదు

2) భాష ( )

అ. మానవుడికి సహజముగా వచ్చినది ఆ. మానవుడు కల్పించుకున్నది.

ఇ. మానవునికి దేవుని ప్రసాదము ఈ. పైవేవియూ కాదు.

3) సంస్కృతి అని దేనిని అంటాము? ( )

అ. మానసికంగా ఎదిగి పోవడాన్ని అనగాపాశవిక లక్షణాలను దులిపి వేయడాన్ని సంస్కృతి అంటాము

ఆ. భౌతికముగా ఎదగడానిసే సంస్కృతి అంటాము

ఇ. మానసికంగా ఎదిగి పోవడాన్ని, భౌతికముగా ఎదగడానిని సంస్కృతి అంటాము

ఈ. పైవన్ని యూ సరియైనవి

www.careerindia.com

CAREERINDIA

4) నాగరికత అని దేనిని అంటాము? ( )

అ. మానసికంగా ఎదిగి పోవడాన్ని అనగాపాశవిక లక్షణాలను దులిపి వేయడాన్ని నాగరికత అంటాము

ఆ. భౌతికముగా ఎదగడానిసే నాగరికత అంటాము

ఇ. మానసికంగా ఎదిగి పోవడాన్ని, భౌతికముగా ఎదగడానిని నాగరికత అంటాము

ఈ. పైవన్ని యూ సరియైనవి

5) ఇల్లు కట్టుకోవడమును దేనితో సూచిస్తాము ( )

అ. నాగరికత అ. సంస్కృతి ఇ. ప్రకృతి ఈ. అన్ని యూ సరియైనవి

IX. కింది ఐయిదు ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించి రాయండి 5X1=5

1) ఆంధ్ర కవితా పితామహుడు అని బిరుదు ఎవరికి కలదు? ( )

అ. అల్లసాని పెద్దన అ. తెనాలి రామకృష్ణ ఇ. ధూర్జటి ఈ. దాశరధి

2) రాజుల్ మత్తుల్ వారి సేవ నరక ప్రాయము అన్నది ఎవరు? ( )

అ. నందితిమ్మన అ. తెనాలి రామకృష్ణ ఇ. ధూర్జటి ఈ. శ్రీశ్రీ

3) మహాప్రస్థానము రచించినది ఎవరు? ( )

అ. నందితిమ్మన అ.దాశరధి ఇ. ధూర్జటి ఈ. శ్రీశ్రీ

4) నా తెలంగాణ శత కోటి రత్నాల వీణ అన్నదెవరు? ( )

అ. సినారె అ. దాశరధి ఇ. ధూర్జటి ఈ. శ్రీశ్రీ

www.careerindia.com

5) మను చరిత్రకు మరో పేరు ( )

అ. వరూధినీ ప్రవరాఖ్యం ఆ. స్వారోచిష మను సంభవం

ఇ. యేదీ కాదు ఈ. రెండూ సరియైనవి

భాగము- ఆ (డిస్క్రిప్టివ్) (ప్రధాన వాచకము మరియు సాహిత్య చరిత్ర) – 40 M

విభాగము - అ

X. ఈ క్రింది వానిలో రెండింటికి సంగ్రహముగా సమాధానములు రాయండి 2x2=4

అ. మాన వతా అంటే ఏమిటి?

ఆ. బీనాదాస్ గురించి రాయండి ?

ఇ. బెజ్జమహాదేవి లింగమూర్తికి ఎలా ఉగ్గు పెట్టింది?

XI. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు వ్యాసరూపములో సమాధానమును రాయండి? 1x5=5

అ. బెజ్జ మహాదేవి పరమశివుణ్ణి కుమారునిగా భావించి పెంచిన విధానాన్ని తెలుపండి?

ఆ. సినారె కవిత్వములోని మానవతా భావాలను వివరించండి?

XII. ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు సంగ్రహముగా సమాధానములు రాయండి 2x3=6

అ. అల్లసాని పెద్దన రచనలు తెలుపండి?

ఆ. రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయము అని ధూర్జటి ఎందుకు తెలిపాడు?

ఇ. శ్రీ శ్రీ మహాప్రస్థానములోని నీకు నచ్చిన కవితను రాయండి?

www.careerindia.com

XIII. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు వ్యాసరూపములో సమాధానమును రాయండి? 1x6=6

అ. అల్లసాని వారి మనుచరిత్ర రచనా విధానమును తెలుపండి?

ఆ. తెలంగాణ పోరాటములో కవిగా దాశరధి పాత్రను వర్ణించండి?

విభాగము - ఆ (నాటక స్రవంతి)

XIV. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు వ్యాసరూపములో సమాధానమును రాయండి 1x6=6

అ. తొలకరి నాటకము లోని పాత్రలను పరిచయము చేయండి?

ఆ. స్వాతంత్ర వాహిని నాటకము ద్వారా దాశరధిగారు ఇచ్చిన సందేశమును తెలుపండి?

విభాగము - ఇ (సృజనాత్మక రచన)

XV. ఈ క్రింది వానిలో ఒక అంశమునకు నూట యాభై పదాలలో వ్యాసమును రాయండి? 1x8=8

అ.కోవిడ్ మహమ్మరినోకకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు (లేదా) ఆ.జాతీయ సమైక్యత

విభాగము-ఈ

XVI. అనువదించండి. 5M

**Democracy is a widely accepted form of government today .The 20th Century witnessed the large –scale expansion of democracy across different parts of the globe. Even those governments that are criticized for being non-democratic try to portray themselves as democratic .Many international organizations and academics try to examine claims of being democratic by checking whether key aspects of democracy are actually operational in a given country. These check lists are not entirely flawless ,but they do give us some idea about the extent of truth when a government or country claim they are democratic.**

..........................................